PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | వయస్సులో 'మరుత్తరాట్చరిత్ర' ని రచించాడు.<br>2) పండితారాధ్యచరిత్ర,శృంగార నైషధం,భీమఖండం,కాశీఖండం మొదలైన కావ్యాలను శ్రీనాథుడు రచించాడు.<br>3) శ్రీనాథుడు సీసపద్యాలకు ప్రసిద్ధి అనేక చాటు పద్యాలను చెప్పాడు.కవిసార్వభౌమ బిరుదాంకితుడు.<br>4) పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలో విద్యాధికారిగా పనిచేసాడు.<br>5) గౌడడిండిమ భట్టుని ఓడించి అతని కంచు ఢక్కను పగలు గొట్టించాడు.ప్రౌఢదేవరాయల ముత్యాలశాలలో కనకాభిషేకాన్ని పొందాడు.వార్ధక్యంలో చాలా కష్టాలు అనుభవించాడని ప్రతీతి.<br>6) ఇతని భీమఖండం కావ్యంలోని ద్వితీయాశ్వాసం నుండి ప్రస్తుత 'కాశీపట్టణ విశిష్టత' అన్న పాఠం స్వీకరించబడింది. | | | పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>1) శ్రీనాథుడు ఏ శతాబ్దానికి చెందినవాడు?<br>2) శ్రీనాథుడు ఏ పద్యాలకు ప్రఖ్యాతి చెందాడు? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>జ) 14వ శతాబ్దానికి చెందినవాడు.<br>జ) సీస పద్యాలకు ప్రసిద్ధి చెందాడు. | | ప్రశోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | పాఠ్యాంశ సారాంశ లేఖనం గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | కవిపరిచయం | | |

Prepared by: P.S.R.SHARMA
PGT (Telugu),
APSWRS/JC(B),Togutta, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| A P S W R E I SOCIETY<br>**'కాశీపట్టణ విశిష్టత' పాఠ్యాంశ ప్రణాళిక** | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Period No. 2 of lesson No. 2 unit: **పద్యభాగం**<br>Date & Time : 7.7.2011 | | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** | |
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation | |
| | By Teacher | By Pupils | | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | శ్రీనాథ కవిసార్వభౌముడు రచించిన కావ్యాలను పేర్కొనండి | పండితారాధ్యచరిత్ర,శృంగార నైషధం,భీమఖండం,కాశీ ఖండం మొదలైన కావ్యాలను శ్రీనాథుడు రచించాడు. | | | | |
| **ఉన్ముఖీకరణం** | భారతదేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు తెల్పండి?<br>కాశీనగర విశిష్టతలు మీకు తెలుసా?<br>కాశీనగరంలో ఏ మహర్షి నివసించేవాడు?<br>వ్యాసమహర్షి కాశీని విడిచి వచ్చిన కథ మీకు తెలుసా?<br>అయితే ఈ రోజు శ్రీనాథుడు రచించిన ' కాశీపట్టణ విశిష్టత 'అనే పాఠ్యభాగ కథానేపథ్యం అయిన **'వ్యాసుడు కాశీని విడిచిన కథ'** గరించి తెలుసుకుందాం. | తిరుపతి, కాశీనగరం మొదలైనవి.<br>అది ప్రసిద్ధ శైవ క్షేత్రం.<br>తెలియదు అని కొందరు, వ్యాస మహర్షి అని కొందరు.<br>తెలియదు. | | ప్రశోత్తర పద్ధతి | | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **'వ్యాసుడు కాశీని విడిచిన కథ'** | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | **'వ్యాసుడు కాశీని విడిచిన కథ'** | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది.<br>'అన్నపూర్ణాదేవి ఆజ్ఞప్రకారం వ్యాస మహర్షి కాశీనగరాన్ని విడిచి రావాల్సి వచ్చింది. అగస్త్యుడు తన భార్య లోపాముద్రతో పాటు ద్రాక్షారామ భీమేశ్వరుడిని సందర్శించిన పిమ్మట కుక్కుటేశ్వరుడి సేవించటానికి వెళ్ళుతుండగా తుల్య భాగానదీ తీరంలో మారేడు తోటలో వ్యాస,అగస్త్య మహర్షులు కలిసారు.ఆ సమయంలో అగస్త్యుడు వ్యాసమహర్షిని కాశీనగరాన్ని వదిలి రావడానికి గల కారణాలని అడుగుతాడు.'. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్య ప్రయోగ పద్ధతి | | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడు తారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించ బడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | పాఠ్యాంశ బోధన విషయ వివరణలతో కావించబడుతుంది.<br>1) అన్నపూర్ణాదేవి వ్యాసమహర్షిని పరీక్షించుట.<br>2) వ్యాసమహర్షి ఆ పరీక్ష.కు తాళలేక కాశీవాసులను శపింప బోవుట. అన్నపూర్ణాదేవి వ్యాసుడికి భోజనం పెట్టి అతనిని కాశీని వదిలి పొమ్మని ఆజ్ఞాపించుట.<br>3) వ్యాసుడు కాశీని వదిలి రావాల్సి వచ్చుట.<br>4) తుల్య భాగానదీ తీరంలో మారేడు తోటలో వ్యాస,అగస్త్య మహర్షులు కలుసుకొనుట.<br>5) ఆ సమయంలో అగస్త్యుడు వ్యాసమహర్షిని కాశీనగరాన్ని వదిలి రావడానికి గల కారణాలని అడుగుట. | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>1) కాశీని ఎవరు విడిచి వచ్చారు? 2) కాశీని విడిచిన తరువాత వ్యాసుడి ని ఎవరు కలిసారు? 3) అగస్త్యుడు వ్యాసుడిని ఏమి అడుగుతాడు? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>1జ) వ్యాస మహర్షి. 2జ) అగస్త్యుడు. 3జ) వ్యాసుడు కాశీని విడిచి రావడానికి గల కారణాన్ని అగస్త్యుడు అడుగుతాడు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | పాఠ్యాంశ నేపథ్యం గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | పాఠ్యాంశ నేపథ్యం | | |

Prepared by: P.S.R.SHARMA
PGT (Telugu),
APSWRS/JC(B),Togutta, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY
**'కాశీపట్టణ విశిష్టత' పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 3 of lesson No. 2 unit: **పద్యభాగం**<br>Date & Time : 8.7.2011 | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | తెలుగు మాధ్యమం |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | భారతదేశంలో ప్రసిద్ధ క్షేత్రం పేరు,తద్ విశిష్టతలని తెలపండి | కాశీ క్షేత్రం.అది ప్రసిద్ధ శైవ క్షేత్రం.భారతీయులు తమ జీవితకాలంలో ఒక్కసారైనా ఈ క్షేత్రాన్ని సందర్శించటానికి అభిలషిస్తారు. | | | |
| **ఉన్ముఖీకరణం** | కాశీనగరాన్ని ఎవరు వదిలారు ?<br>కాశీని వదిలిన తరువాత అతడిని ఏ మహర్షి కలిసాడు ?<br>అగస్త్యుడు వ్యాసుడిని ఏమని అడిగాడు ?<br>ఇపుడు అగస్త్యుడు వ్యాసుడిని కాశీని విడిచి రావడానికి గల కారణాన్ని ఏ విధంగా అడుగుతాడో తెలుసుకుందాం. | వ్యాస మహర్షి.<br>అగస్త్య మహర్షి.<br>కాశీని విడిచి రావడానికి గల కారణాన్ని అడిగాడు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **'అగస్త్యుడి ప్రశ్నలు'** | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | **'అగస్త్యుడి ప్రశ్నలు'** | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది.<br>**తే.ఆననమందు..................యనఘ.**<br>**సీ.లోలార్కునకు................ భైరవుండు.**<br>**తే.ఎట్టుపాసితి..................నిందుధరుని.** | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్య ప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు.విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| **విషయ విశ్లేషణ** | పాఠ్యాంశ బోధన ప్రతిపదార్థ,భావాది సహితంగా కావించబడుతుంది.<br>1)ఓ పుణ్యాత్ముడా, నీ ముఖంలో కళావిహీనత, కన్నులలో దీనత్వం,మనస్సులో బాధ అధికంగా గోచరిస్తున్నాయి..కారణ మేవిటి ?2) సూర్యుడికి నీకు మాట మాట పెరిగి గొడవ జరగ లేదు కదా? డుంఠి విఘ్నేశ్వరుడు తెగువతో నిన్ను ఎదిరించలేదు కదా?మధ్యాహ్నం వేళ ఆకలి గొన్నప్పుడు అన్నపూర్ణాదేవి నిను్న ఉపేక్షించలేదు కదా?భైరవుడు నిష్కారణంగా నీ విషయంలో న్యాయం తప్పి వ్యవహరించలేదు కదా ? ఈ కారణాలు కాకపోతే గంగానదీ పవిత్ర ఇసుకతిప్పలను పంచక్రోశాలను,కాశీనగరాన్ని,విశ్వేశ్వరస్వామిని ఏ విధంగా వదిలి పెట్టావయ్యా?అని అగస్త్యుడు వ్యాసమహర్షిని కాశీనగరాన్ని విడిచి రావడానికి కారణాలని అడుగుతాడు. | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | వైవర్ణ్యం-పాలిపోవుట<br>కన్నుగవ-కన్నులజంట<br>పోటు-యుద్ధం<br>పాటి-న్యాయం<br>మిన్నేఱు-ఆకాశగంగ<br>అవిముక్తం-విడవబడంది<br><br>కాశీనగర చిత్రం లేదా కాశీ ఆలయ చిత్రం ప్రదర్శించబడును. | వివరణాత్మక పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>1) వ్యాసుడిని చూడగానే మొదట అగస్త్యుడు ఏమని ప్రశ్నిస్తాడు?2) వ్యాసుడు కాశీని విడిచి రావడానికి అగస్త్యుడు ఊహించిన కారణాలు ఏవి? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>జ) నీ ముఖంలో కళావిహీనత, కన్నులలో దీనత్వం, మనస్సులో బాధ అధికంగా గోచరిస్తుంది.కారణ మేమిటి ?<br>జ) సూర్యుడికి,గణపతికి,అన్నపూర్ణాదేవికి,భైరవుడికి మధ్య ఏవైనా వైరుధ్యాలు ఏర్పడ్డాయా అని ఊహించాడు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | పాఠ్యాంశ సారాంశ లేఖనం గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | పాఠ్యాంశ సారాంశం | | |

Prepared by: P.S.R.SHARMA
PGT (Telugu),
APSWRS/JC(B),Togutta, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY
**'కాశీపట్టణ విశిష్టత' పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 4 of lesson No. 2 unit: **పద్యభాగం**<br>Date & Time : 9.7.11 | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | తెలుగు మాధ్యమం |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | కాశీపట్టణ విశిష్టత పాఠ్యభాగ రచయిత ఎవరు? | శ్రీనాథుడు | | | |
| **ఉన్ముఖీకరణం** | 1) కాశీని విడిచి వచ్చిన వ్యాసుడిని మొదట అగస్త్యుడు ఏమని ప్రశ్నిస్తాడు?<br>2) వ్యాసుడు కాశీని విడిచి రావడానికి అగస్త్యుడు ఊహించిన కారణాలు ఏవి?<br>ఇపుడు అగస్త్యుడు తెలిపిన **'కాశీపట్టణ విశిష్టత'** గరించి తెలుసుకుందాం. | జ) నీ ముఖంలో కళావిహీనత, కన్నులలో దీనత్వం, మనస్సులో బాధ అధికంగా గోచరిస్తుంది.కారణ మేమిటి ?<br>జ) సూర్యుడికి,గణపతికి,అన్నపూర్ణాదేవికి,భైరవుడికి మధ్య ఏవైనా వైరుధ్యాలు ఏర్పడ్డాయా అని ఊహించాడు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **'కాశీపట్టణ విశిష్టత'** | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | **'కాశీపట్టణ విశిష్టత'** | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది.<br>**క. కాశీనందన...................................మల్లీవల్లుల్.**<br>**శా. ఆమందాకిని.........................సాక్షాత్కారముగైకొనున్.**<br>**శా. ఆనందంబున........................నిండార మిన్నేటిలోన్.**<br>**క. గంగాయమునాతీరో.....................యతిఘోరముగన్.**<br>**తే. విస్మయము నాకు..........................నీకెట్లుబుద్ధి పుట్టె.** | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్య ప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు.విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | పాఠ్యాంశ బోధన ప్రతిపదార్థ,భావాది సహితంగా కావించబడు తుంది.<br>అగస్త్యుడు పూర్వం తాను కాశీలో ఉండగా పొందిన ఆనందాన్ని స్మరణకు తెచ్చుకుంటూ ఆ కాశీనగర విశిష్టతలని తెలుపుతూ, అటువంటి గొప్ప కాశీనగరాన్ని వ్యాసమహర్షి విడిచిన కారణా న్ని అడుగుతాడు.<br>1)కాశీనగరంలోని లీలావనంలో లోపాముద్ర వేసిన మల్లెతీగలు ఉన్నాయి.వాటితో విఘ్నేశ్వరుడిని,శివుడిని పూజిస్తున్నావా?<br>2) కాశీని తలవగానే గంగానది,త్రివేణి సంగమం,విశ్వేశ్వర దేవాలయ ప్రాంగణం,దివ్యతేజోమైన శివలింగం నా కన్నుల ముందు సాక్షాత్కరిస్తున్నాయి.<br>3)అర్థరాత్రి వేళ వెన్నెలలు కాస్తుండగా గంగానది ఇసుకతిన్నెల పై సంచరిస్తూ బ్రహ్మానందంతో శంభుడు,కాశీనాథుడు,తరుణేం దుశేఖరుడు,శ్రీకంఠుడు అయిన కాశీవిశ్వేశ్వరస్వామిని గురించి శరీరం పులకించేటట్లు గానం చేసేవాడిని.<br>4) ప్రయాగలో గంగాయమునా నదులు సంగమించే స్థలంలో కాలిబొటన వేలుపై నిలుచొని విశ్వేశ్వర స్వామిని గూర్చి అతి ఘోరంగా తపస్సు చేసాను.<br>5) కాశీనగరంలో నివసించే మూర్ఖుడు కూడా ఆ పట్టణాన్ని వ దిలి మరో ప్రదేశానికి వెళ్లటానికి ఇష్టపడడు.మరి పరమ ధర్మ జ్ఞుడివైన నీవు అంతటి మహిమాన్వితి కాశీపట్టణాన్ని ఎలా విడిచి పెట్టావయ్యా. | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | వల్లి-తీగ<br>జృంభణం-వికాసం,అతి శయం, ప్రకాశం.<br>అంకురం-మొలక<br>ప్రకరం-సమూహం<br>ఉత్సంగమ-ఒడి<br>అంగుష్టం-బొటనవ్రేలు | వివరణాత్మక పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>1) కాశీని తలవగానే అగస్త్యుడి కళ్లకు కట్టినట్లు ఏవి | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>జ) గంగానది,త్రివేణి సంగమం,విశ్వేశ్వర దేవాలయ | | ప్రశ్నోత్తర పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | కనిపిస్తున్నాయి?<br>2) అగస్త్యుడు ఎవరిని గురించి గానం చేసాడు?<br><br><br>3) శివుని కోసం అగస్త్యుడు ఎక్కడ తపస్సు చేసాడు?<br>4) కాశీని విడవడానికి ఇష్టపడని వారెవరు? | ప్రాంగణం,దివ్యతేజోమైన శివలింగం.<br>జ)శంభుడు,కాశీనాథుడు,తరుణేందుశేఖరుడు,శ్రీకంఠుడు అయిన కాశీవిశ్వేశ్వరస్వామిని గురించి శరీరం పులకించేటట్లు గానం చేసాడు.<br>జ)ప్రయాగలో గంగాయమునా నదులు కలిసే స్థలంలో.<br>జ) కాశీలో ఉండే పరమ మూర్ఖుడు కూడా కాశీని విడవడానికి ఇష్టపడడు. | | | |
| **గృహకార్యం** | పాఠ్యాంశ సారాంశ లేఖనం గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | | | |

Prepared by: P.S.R.SHARMA
PGT (Telugu),
APSWRS/JC(B),Togutta, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY
**'కాశీపట్టణ విశిష్టత' పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 5 **మరియు 6** of lesson No. 2 unit: **పద్యభాగం**<br>Date & Time 11.7.11 :, 12.7.11 | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | తెలుగు మాధ్యమం |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | కాశీపట్టణ విశిష్టత పాఠ్యభాగ రచయిత ఎవరు? | శ్రీనాథుడు | | | |
| **ఉన్ముఖీకరణం** | 1) అగస్త్యుడు వ్యాసుడిని ఏమి అడుగుతాడు?<br>2) వ్యాసుడు కాశీని విడిచి రావడానికి అగస్త్యుడు ఊహించిన కారణాలు ఏవి?<br>3 )కాశీని విడవడానికి ఇష్టపడని వారెవరు?<br>**'కాశీపట్టణ విశిష్టత'** పాఠ్యబోధన పరిసమాప్తమైంది కాబట్టి ఇపుడు ఆ పాఠం యొక్క పద్యప్రతిపదార్థ, భావ, ప్రశ్నోత్తరాది నోట్సు రాద్దాం.. | జ) వ్యాసుడు కాశీని విడిచి రావడానికి గల కారణాన్ని అగస్త్యుడు అడుగుతాడు.<br>జ) సూర్యుడికి,గణపతికి,అన్నపూర్ణాదేవికి,భైరవుడికి మధ్య ఏవైనా వైరుధ్యాలు ఏర్పడ్డాయా అని ఊహించాడు.<br>జ) కాశీలో ఉండే పరమ మూర్ఖుడు కూడా కాశీని విడవడానికి ఇష్టపడడు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **'కాశీపట్టణ విశిష్టత'**<br>పాఠం యొక్క పద్యప్రతిపదార్థ, భావ, ప్రశ్నోత్తరాది లేఖనం | విద్యార్థులకు లేఖన కార్యానికి సిద్ధమవుతారు. | **'కాశీపట్టణ విశిష్టత'**<br>పాఠం యొక్క పద్యప్రతిపదార్థ, భావ, ప్రశ్నోత్తరాది లేఖనం | | |
| **విషయ విశ్లేషణ** | పాఠ్యాంశం యొక్క ప్రతిపదార్థ,భావ, ప్రశ్నోత్తరాదులు విద్యార్థులకు చెప్పబడుతాయి లేదా నల్లబల్ల పై రాయబడుతాయి. | విద్యార్థులు పాఠ్యాంశం యొక్క ప్రతిపదార్థ,భావ, ప్రశ్నోత్తరాదులను తమ నోట్సు పుస్తకంలో రాసుకుంటారు. | 1. శ్రీనాథ కవిపరిచయం<br>2. పాఠ నేపథ్యం<br>3. పద్య భావాలు<br>అ) ఆననమందు.......<br>ఆ) ఎట్లుపాసితి.......... | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | ఇ) కాళీనందన..........<br>ఉ) గంగాయమునా.......<br>ఊ) విస్మయము..........<br>4. పద్య ప్రతిపదార్థాలు<br>అ) ఆమందాకిని...........<br>ఆ) ఆనందంబున...........<br>5. ప్రశ్నోత్తరాలు<br>6. సందర్భాలు<br>7. పర్యాయ పదాలు<br>8. నానార్థాలు<br>9. సంధులు<br>10. కర్మదారయ సమాసం<br>11. ఛందస్సు<br>అ) ఉత్పలమాల<br>ఆ)చంపకమాల<br>12. కఠిన పదార్థాలు | | |
| **గృహకార్యం** | పాఠ్యాంశ ప్రశ్నోత్తరాదులను నేర్చుకొనుట గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | | | |

Prepared by: P.S.R.SHARMA
PGT (Telugu),
APSWRS/JC(B),Togutta, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY

'అష్టావధానం' పాఠ్యాంశ ప్రణాళిక

| Period No. 1 of lesson No. 2 unit: గద్యభాగం<br>Date & Time : 13.7.11 | Class : తొమ్మిదవ తరగతి | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | మీరు తీరిక సమయాల్లో ఏమి చేస్తారు?<br>ఆట స్థలం లేప్పుడు ఏమి ఆడుతారు? | కబడ్డీ,వాలీబాల్ లాంటివి అడుతాము.<br>అంత్యాక్షరి ఆడుతాము. | | | |
| **ఉన్ముఖీకరణం** | అయితే ఇది భాషకు సంబధించిన ఆట మరియు సాహిత్య కళ.వీటిని ఎందుకు ఆడుతారు?<br>అష్టావధానం తెలుసా?<br>అష్టావధానం పాఠ్యాంశ రచయిత గురించి తెలుసుకుందాం. | వినోదం కోసం.<br>తెలియదు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | 'అష్టావధానం' పాఠ రచయిత పరిచయం | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్య ప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ** | **శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి 1891 – 1961 మధ్య కాలం వాడు.** | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం | | | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| **విశ్లేషణ** | **ఈయన తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం దగ్గర పాల మూరు లో జన్మించాడు.సంస్కృత, భాషా సాహిత్యాలను నేర్చుకు న్నారు. అష్టావధానం మొదలగు సాహిత్య కళలను కూడా నేర్చుకున్నారు. .................. ప్రస్తుత పాఠ్యభాగం అనుభవాలు –జ్ఞాపకాలు అన్న సంపుటి లోనిది.** | చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>**శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి** ఎక్కడ జన్మించారు?<br>**శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ఏమి అభ్యసించారు?** | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | రచయిత పరిచయం. | | |


Prepared by: K. SUHASINI
PGT (Telugu),
APSWRS (G), Mulugu, Medak.


PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY

**'అష్టావధానం' పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 2 of lesson No. 2 unit: గద్యభాగం<br>Date & Time : 14.7.11 | Class : తొమ్మిదవ తరగతి | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | 1.మనం ఇన్ని పాఠాలు చదువుతున్నాం కదా.పద్య,గద్య భాగాలు ఒకే ప్రక్రియలో ఉన్నాయా?<br>2. తెలిసిన పేర్లు చెప్పండి. | 1. లేవు.<br>2.సుభాషితాలు. | | | |
| **ఉన్ముఖీకరణం** | నిన్న మనం అష్టావధానం రచయిత గురించి తెలుసుకున్నాం కదా | అవును. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | 'అష్టావధానం' ప్రక్రియా పరిచయం మరియు నేపథ్యం. | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్య ప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు.విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | **అష్ట అంటే ఎనిమిది.అవధానం అంటే ఏకాగ్రత.అనగా ఒకేసారి ఎనిమిది మంది పృచ్ఛకులు అడిగిన విషయాలపై దృష్టి నిలపడం** | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | **అని అర్థం. ఆ ఎనిమిది విషయాలు , కవిత్వం , కావ్యపాఠం, శాస్త్రార్థం, ఆకాశ పురాణం, చదరంగం, న్యాస్తాక్షరి, నిషిద్ధాక్షరి, పుష్ప గణనం. అవధాని ఈ ఎనిమది విషయాలపై ఒకేసారి సవ ాధానం చెప్తాడు.**<br><br>**నేపథ్యం ÷**<br>**ఇపుడు మనం రామకృష్ణశాస్త్రి గారి అష్టావధాన నిర్వహణని శ్రీపాదవారు ఎలా వర్ణించారో తెలుసుకుందాం.**<br>**ఆ రోజు సభలో పృచ్ఛకులు ఎవరున్నారో తెలసుకుందాం.పృచ్ఛక ులు అంటే అడిగేవారు.వారు. పేరిపేరయ్య శాస్త్రి, పురాణ పండ మల్లయ్య శాస్త్రి మొదలగువారు. ఆ అష్టావధానంలో రక్తికట్టించిన అంశం అక్షరనిషేధం.** | | | వివరణాత్మక పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>1) **అష్టావధానం అంటే** ఏమిటి? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | నేపథ్యం | | |

Prepared by: K. SUHASINI
PGT (Telugu),
APSWRS (G), Mulugu, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

# A P S W R E I SOCIETY
## ‘అష్టావధానం’ పాఠ్యాంశ ప్రణాళిక

<table>
<tr><td colspan="3">Period No. 3 of lesson No. 2 unit: గద్యభాగం<br><br>Date & Time : 15.7.11</td><td>Class : తొమ్మిదవ తరగతి</td><td>Subject : తెలుగు</td><td>Medium</td><td>తెలుగు మాధ్యమం</td></tr>
<tr><td rowspan="2">Content Analysis / Concepts / Sub-concepts</td><td colspan="2">Activities indicating behavioural / Learning outcomes</td><td rowspan="2">Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work.</td><td rowspan="2">Method</td><td rowspan="2">Evaluation</td></tr>
<tr><td>By Teacher</td><td>By Pupils</td></tr>
<tr><td>పూర్వ జ్ఞాన పరిశీలన</td><td>అష్టావధానం అంటే ఏమిటి?</td><td>అష్ట అంటే ఎనిమిది.అవధానం అంటే ఏకాగ్రత.అనగా ఒకేసారి ఎనిమిది మంది పృచ్ఛకులు అడిగిన విషయాలపై దృష్టి నిలపడం అని అర్థం..</td><td></td><td></td><td></td></tr>
<tr><td>ఉన్ముఖీకరణం</td><td>అష్టావధానం ఏ కళకి చెందుతుంది?</td><td>అది ఒక భాషాకళ</td><td></td><td>ప్రశ్నోత్తర పద్ధతి</td><td></td></tr>
<tr><td>పాఠ్యాంశ ప్రకటనం</td><td>‘అష్టావధానం’ పాఠ్యాం బోధన<br>ఆ పదిరోజులు.................. తహతహలాడిపోయారు.</td><td>విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది.</td><td></td><td></td><td></td></tr>
<tr><td>ఆదర్శ వాచనం</td><td>పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది.</td><td>ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది.</td><td></td><td>వాక్య ప్రయోగ పద్ధతి</td><td></td></tr>
<tr><td>అనువాచనం</td><td>పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు.విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి.</td><td>విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు.</td><td>అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి.</td><td></td><td></td></tr>
<tr><td>దోష నివారణం</td><td>విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి.</td><td>విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు</td><td></td><td></td><td></td></tr>
<tr><td>విషయ విశ్లేషణ</td><td>ఆ పది రోజులు జరిగిన కార్యక్రమములలో చెప్పుకోదగినవి సంగమేశ్వర శాస్త్రిగారి వీణావాదనం, రామజోగయ్య గారి బల ప్రదర్శనం , రామకృష్ణ శాస్త్రి గారి అష్టావధానం.</td><td>విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు.</td><td></td><td>వివరణాత్మక</td><td></td></tr>
</table>

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | **వీటిలో రామకృష్ణ శాస్త్రి గారి అష్టావధానం నాకు బాగా నచ్చిన అంశం. ఆ అష్టావధానంలోని నిషిద్ధాక్షరి అంశం ఆసక్తిగా చూసాను. ఇందులో అక్షర నేషాధానికి మల్లయ్య గారు పూనుకున్నారు. అవధాని ఒక పదంతో పద్యం మొదలు పెట్టి ఆ పదంలోని మొదటి అక్షరం పలుకుతాడు.పృచ్ఛకుడు అవధాని వేసే రెండో అక్షరాన్ని ఫలానా అయి ఉంటుందని ఊహించి నిషేధిస్తాడు.అవధాని మరో అక్షరంతో పూర్తి చేస్తాడు.ఇలా ప్రతిచోటా నిషేధం ఉంటుంది.అలా నిషేధించుకుంటూ ముందుకు సాగుతూ యశోవా మృత్యుర్వా అన్న స్థితికి వచ్చారు.** | | | పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>1) **అష్టావధానంలో నిషిద్ధాక్షరి పృచ్ఛకుని పేరు** ఏమిటి?<br>2) అక్షర నిషేదం అంటే ఏమిటి? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | పాఠ్యాంశ సారాంశం. | | |

Prepared by: K. SUHASINI
PGT (Telugu),
APSWRS (G), Mulugu, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY
**'అష్టావధానం' పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 4 of lesson No. 2 unit: గద్యభాగం<br>Date & Time : 16.7.11 | Class : తొమ్మిదవ తరగతి | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | 1) **అష్టావధానంలో నిషిద్ధాక్షరి పృచ్ఛకుని పేరు** ఏమిటి?<br>2) అక్షర నిషేదం అంటే ఏమిటి? | మల్లయ్య శాస్త్రి గారు.<br>చెప్పిన అక్షరాలను వాడరాదని అర్థం. | | | |
| **ఉన్ముఖీకరణం** | **ఇంతవరకు మీరు చదివినదాని బట్టి మీకు ఏమి అర్థమైంది.** | అవధాని, పృచ్ఛకులు ఇద్దరూ పోటాపోటీగా నిషిద్ధాక్షరిని కొనసాగిస్తున్నారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | 'అష్టావధానం' పాఠ్యాంశ బోధన<br>ఆ స్థితిలో .................. పాఠం చివరి వరకు. | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్యప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు.విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | **ఆ సమయంలో సభలోని వారందరూ ఎవరు గెలుస్తారో అని తహతహలాడారు. అప్పుడు రామకృష్ణ శాస్త్రి గారు పు అని అన్నారు.మల్లయ్య శాస్త్రి గారు ణ్య నిషేధించారు. అవధాని అప్పుడు న్నె అని అన్నారు.వెంటనే పృచ్ఛకుడు ము నిషేధించారు.వెంటనే అవధాని గారు పు అని అన్నారు. దాంతో పున్నెపు అయింది. ఇది విశేషణం కనుక అవధాని ఏమి వాడుతారో అర్థం కాలేదు.** | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | **దానితో కానిమ్మన్నారు. అవధాని బ అని అన్నాడు. తరువాతి అక్షరం ఏమిటో మల్లయ్య శాస్త్రి గారికి అర్థం కాలేదు. కానిమ్మన్నాడు . స అని అవధాని అన్నాడు.పున్నెపు బస అని అయిందక్కడికి.సభికులంతా ఊపిరి పీల్చుకున్నారు. తనకు నిషేధించటం చాతకావటం లేదని ఒక పక్క, సభికులేమనుకుంటారో అని బాధతో అక్షరం నిషేధించలేకపోయారు. యౌ అని అవధాని అన్నారు. సభికులంతా కరతాళ ధ్వనులు చేసారు. అంతటితో పున్నెపు బసయౌ అని మొదటి పాదం పూర్తి అయింది. ఆ విధంగా పద్యం మొత్తం పూర్తి అయింది. సభలోని వారందరూ ఎంతో ఆనందించారు. వఖ్యంగా మల్లయ్య శాస్త్రి గారు కూడా అభినందిచారు. ఆ విధాంగా అష్టావధానం పూర్తిఅయింది.** | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>1) **అవధానిని అడ్డుకోలేక మల్లయ్య శాస్త్రి గారు ఎలా వ్యవహరించారు.**?<br>2) మల్లయ్య **శాస్త్రి గారు రామకృష్ణ శాస్త్రి గారిని ఎలా అభినందించారు.**? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | పాఠ్యాంశ సారాంశం. | | |

Prepared by: K. SUHASINI
PGT (Telugu),
APSWRS (G), Mulugu, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY

**‘ఆదర్శ చక్రవర్తి ఆంధ్రభోజుడు’ పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 1 of lesson No. 1 unit: **ఉపవాచకం** Date & Time : 20.7.11 | Class : **తొమ్మిదవ తరగతి** | | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** |
|---|---|---|---|---|---|
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | పూర్వకాలంలో మన దేశాన్ని పరిపాలించిన చక్రవర్తుల పేర్లు చెప్పండి? | అశోకకుడు, శివాజి,అక్బరు. | | | |
| **ఉన్ముఖీకరణం** | ఆదర్శ చక్రవర్తి అని ఎవరిని అంటారో తెలుసా? | తెలియదు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | ‘ఆదర్శ చక్రవర్తి ఆంధ్రభోజుడు’ ఏ పట్టున విడవక.......... హస్తగతమైంది. | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్యప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు.విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | **1. హంపీ విజయనగరం, అష్టదిగ్గజాలు ఈ పేర్లు వినగానే గుర్తుకు వచ్చే చక్రవర్తే శ్రీకృష్ణ దేవరాయలు.** **2.ఆ కాలంలో ఎన్నో నగరాల కంటే అందమైంది, సంపన్నమైంది , పెద్దది విజయ నగరమే అని చరిత్రకారులు అన్నారు.** **3.హరిహర రాయలు సుల్తాను పై తిరుగుబాటు చేసి విజయ నగరాన్ని రాజధాన్ని చేసుకొని పరిపాలించారు.** | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | **4.విజయనగరాన్ని మొదట సంగమ వంశస్థులైన హరిహర రాయలు,బుక్కరాయలు, తరువాత సాళువ వంశస్థులు , తరువాత తుళువ వంశస్థులలో నరస రాయని కుమారుడైన వీర నరసింహరాయలు, శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలించారు.**<br>**5.అన్నగారి సాహిత్యపోషణ చూసి శ్రీకృష్ణ దేవరాయలు తాను కూడా అలాగే కళాపోషకుడైన చక్రవర్తి కావాలని అనుకున్నాడు.**<br>**6. ఉదయాన్నే వ్యాయామం, కత్తిసాము మొదలైనవి చేసేవాడు.**<br>**7.జైత్రయాత్రలు÷పశ్చిమంలో బహమనీ సుల్తానులు, దక్షిణంలో తమిళ కర్నాటకులు, తూర్పున గజపతులను జయించి మూరురాయర గండ అని బిరుదుని పొందాడు.**<br>**8.ఈ విధంగా రెండేళ్ళపాటు దండయాత్రలు చేసి అనేక రాజ్యాలను స్వాధీనపర్చుకున్నాడు.** | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>**1.విజయనగరాన్ని ఎవరు ఎవరు పోషించారు?**<br>**2.రాయలు ఎవరి లాగా కళాపోషకుడు కావాలని అనుకున్నాడు?** | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | **శ్రీకృష్ణ దేవరాయలు బాల్యం, దండయాత్రలు** | | |

Prepared by: K. SUHASINI
PGT (Telugu),
APSWRS (G), Mulugu, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| A P S W R E I SOCIETY<br>'ఆదర్శ చక్రవర్తి ఆంధ్రభోజుడు' పాఠ్యాంశ ప్రణాళిక | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Period No. 2 of lesson No. 1 unit: ఉపవాచకం<br>Date & Time : 21.7.11 | Class : తొమ్మిదవ తరగతి | | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం | |
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation | |
| | By Teacher | By Pupils | | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | **1.విజయనగరాన్ని ఎవరు ఎవరు పోషించారు?<br>2.రాయలు ఎవరి లాగా కళాపోషకుడు కావాలని అనుకున్నాడు?** | తగిన జవాబులు చెప్తారు. | | | | |
| **ఉన్ముఖీకరణం** | దండయాత్రల తరువాత **శ్రీకృష్ణ దేవరాయలు ఏమి చేసాడో తెలుసుకుందాం.** | తెలుసుకుందాం. | | ప్రశ్నోత్తర పద్ధతి | | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | 'ఆదర్శ చక్రవర్తి ఆంధ్రభోజుడు'<br>కొండపల్లి.......... ధర్మం పెరుగుతుంది. | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్య ప్రయోగ పద్ధతి | | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | | |
| విషయ విశ్లేషణ | **1. కొండపల్లిని జయించిన తరువాత రాయల సైన్యం రెండు పాయలుగా చీలింది.<br>2.ఒకటి తెలంగాణ వైపు నడిచింది. రెండవ పాయ రాజ మహేంద్రవరాన్ని స్వాధీనం చేసుకుంది.<br>3.ఆరు నెలల పాటు గజపతి యుద్ధానికి వస్తాడని ఎదురుచూసి ఇక రాడని జయస్తంభాన్ని నాటి వెళ్ళుడు.క్రీ.శ.1513 లో కళింగ ద** | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | ండయాత్ర ఐదేళ్ళు సాగి 1518 లో ముగిసింది. 4. రాయల జీవితంలో 1523 నుండి కృష్ణపక్షం మొదలైంది. 5.తిమ్మరుసు వద్దన్నా వినకుండా ఆరేండ్ల వయసున్న కొడుకు తిరుమల రాయలకి పట్టం కట్టాడు.6. అతను మరణించాడు. చాలా కలతపడి వారసుడు లేడని చివరికి సవతి తల్లి కొడుకైన అచ్యుత దేవ రాయలకి రాజ్యాన్ని అప్ప గించాలని భావించాడు.అతను రాక ముందే పరలోక గతుడయ్యాడు.7. శ్రీకృష్ణ దేవరాయలు ఆముక్తమాల్యద గ్రంథంలో రాజు ఎలా ఉండాలో, మంత్రి లక్షణాలను ధర్మ పరిపాలనని వివరించాడు.8. ప్రజలలో ఎక్కువ పన్ను భారం మోపరాదు.ఆదాయం పెరగడానికి మార్గాలు వెతకాలి. దోషులనే శిక్షించాలి.నిర్దోషిని శిక్షిస్తే చెడ్డపేరు వస్తుంది.9. గూఢచారులను ఎక్కువగా వినియోగించేవాడు. శత్రువులను,మంత్రులను,అధికారులను కనిపెట్టడం వారి పని.10. ఖనాజాలు రెండు ఉండేవి. ఒకటి ఎప్పుడూ మూసి ఉండేది. ఇంకొకటి అవసరాలకి ఉండేది. | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>రాజ్యం గురించి రాయలు తీసుకున్న జాగ్రత్తలు రెండు చెప్పండి? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | **శ్రీకృష్ణ దేవరాయల రాజ్య పరిపాలన** | | |

Prepared by: K. SUHASINI
PGT (Telugu),
APSWRS (G), Mulugu, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY
**‘ఆదర్శ చక్రవర్తి ఆంధ్రభోజుడు’ పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 3 of lesson No. 1 unit: **ఉపవాచకం**<br>Date & Time : 22.7.11 | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | రాజ్యం గురించి రాయలు తీసుకున్న జాగ్రత్తలు చెప్పండి? | తగిన జవాబులు చెప్తారు. | | | |
| **ఉన్ముఖీకరణం** | **శ్రీకృష్ణ దేవరాయలు గురించి మరికొన్ని విషయాలు తెలుసుకుందాం.** | తెలుసుకుందాం. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | ‘ఆదర్శ చక్రవర్తి ఆంధ్రభోజుడు’<br>ప్రజలకు సంపద.......... పాటించే స్వేచ్ఛ ఉండేది. | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్యప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | **1. విజయ నగర సామ్రాజ్యానికి సైన్యాన్ని సామంతులే సమకూర్చేవారు. దాదాపు రెండు వందల మంది సామంతులు ఉంటారు. వారు చక్రవర్తి కోరినప్పుడు రాజధానిలో హాజరు కావాలి .సకాలంలో కప్పం చెల్లించాలి.**<br>**2. విజయనగరంలో 12000 మంది తలవరులు ఉండేవారు. వీరికి జంగమయ్య అధికారి. రాయల మారువేషంలో వచ్చి ఎవరు** | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | **ఎలా పనిచేసేవారో చూసేవాడే.**<br>**3.ఈ నాటికి రాయలు కట్టించిన ఆనకట్టల నుండి పారే కలవలే ఆంధ్ర,కర్నాటక ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తున్నాయి.**<br>**4.విదేశీ వ్యాపారం వల్ల కోశానికి ఆదాయం పెరుగుతుంది.**<br>**5,ఏనుగులని మణులను, ముత్యాలను, విరివిగా ఎగుమతి చేసేవారు. బంగారం,వెండి, సుగంధ ద్రవ్యాలు దిగుమతి చేసేవారు.**<br>**6. రాయలకి మత దురభిమానం లేదు. ముస్లింలను కూడా సైన్యంలోకి తీసుకున్నాడు.**<br>**7. రాజ్యంలో అందరికీ వారి సంప్రదాయాలని పాటించే స్వేచ్ఛ ఉండేది.** | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>రాయల రాజ్యంలో ఎంత మంది సామంతులు ఉండేవారు?<br>వర్తక వ్యాపారం ఎలా అభివృద్ధి చెందేది? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | **శ్రీకృష్ణ దేవరాయల రాజ్య పరిపాలన** | | |

Prepared by: K. SUHASINI
PGT (Telugu),
APSWRS (G), Mulugu, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY

**'ఆదర్శ చక్రవర్తి ఆంధ్రభోజుడు' పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 4 of lesson No. 1 unit: **ఉపవాచకం**<br>Date & Time : 23.7.11 | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** | |
|---|---|---|---|---|---|
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | రాయల రాజ్యంలో ఎంత మంది సామంతులు ఉండేవారు?<br>వర్తక వ్యాపారం ఎలా అభివృద్ధి చెందేది? | తగిన జవాబులు చెప్తారు. | | | |
| **ఉన్ముఖీకరణం** | **శ్రీకృష్ణ దేవరాయలు గురించి మరికొన్ని విషయాలు తెలుసుకుందాం.** | తెలుసుకుందాం. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | 'ఆదర్శ చక్రవర్తి ఆంధ్రభోజుడు'<br>దినచర్య నుండి............. .......పాఠం చివరి వరకు. | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్యప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | **1.రాయలు రాజు యొక్క దినచర్య ఎలా ఉండాలో ఆముక్త మాల్యదలో రాసాడు.అలానే ఆచరించాడు.**<br>**2.ఉదయం నిద్రలేవగానే వైద్యులతో ముచ్చటించటం, సామంతులతో సంప్రదించి ఆదాయ,వ్యయాల లెక్కలను చూసేవాడు.**<br>**3.శరీరానికి నూనె పట్టించి వ్యాయామం చేసేవాడు.** | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | **4.మధ్యాహ్నం సమయంలో దేవతార్చన, ధర్మాధికారులతో గోష్ఠి నిర్వహించేవాడు.**<br>**5. రాయలు సమర్థుడైన రాజు మాత్రమే కాదు. కవి కూడా.**<br>**6.కళాకారులను సన్మానించేవాడు.**<br>**7.రాజధానిలో ఉన్నంతకాలం కవిగోష్ఠులతో గడిపేవాడు.ప్రతి సంవత్సరం వసంతోత్సవాలు జరిపేవాడు.**<br>**8.వాస్తునిర్మాణం పట్ల ప్రీతి ఎక్కువ.అందుకు ఉదాహరణే ఆయన కట్టించిన ఆలయాలు, సౌధాలు.**<br>**9. రాయలు హాస్య ప్రియుడని తెనాలి రామకృష్ణుని కథల ద్వారా తెలుస్తుంది.** | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>రాయల దినచర్యని తెలపండి?<br>రాయలు ఎవరిని ఎక్కువ ఆదరించాడు.? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | **శ్రీకృష్ణ దేవరాయల రాజ్య పరిపాలన** | | |

Prepared by: K. SUHASINI
PGT (Telugu),
APSWRS (G), Mulugu, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| A P S W R E I SOCIETY<br>'ఉత్పలమాల,చంపకమాల' **పాఠ్యాంశ ప్రణాళిక** | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Period No. 1 of lesson No. ఉత్పలమాల,చంపకమాల<br>unit: వ్యాకరణం<br>Date & Time : 27.7.11 | | Class : **తొమ్మిదవ తరగతి** | | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** |
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | | Method | Evaluation |
| | By Teacher | By Pupils | | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | ద్విపదలో ఎన్ని పాదాలు ఉంటాయి? | రెండు పాదాలు. | | | | |
| **ఉన్ముఖీకరణం** | సుర్య గణాలు ఏవి?<br>ఈ రోజు 'ఉత్పలమాల,చంపకమాల' **గూర్చి తెలుసుకుందాం.** | గల **UI**<br>నగణము – **III** | | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | 'ఉత్పలమాల,చంపకమాల' | | | | | |
| | **మరణ శాసనం రాయించాడు. శేషగిరి రావుకి అధిక ఓటుని, తరువాత ఓటుని దత్త పుత్రుడికి చెందేటట్లు రాయించాడు. 1915 లో మరణించాడు. 1916 లో కాకినాడ లోని 40 ఎకరాల భూమిని ట్రస్టీలకి అప్పగించాడు. పేద విద్యార్థులకి బాటసారులకి భోజనాలు ఏర్పాటు చేసాడు.మూడవ ఫారం వరకు ఉచిత విద్య కల్పించాడు. 1946 లో ధర్మ పాఠశాలలోని తరగతులు స్కూలు ఫైనల్ వరకు పెరిగి హై స్కూలుగా రూపుదిద్దకుంది. అక్షర జ్ఞానం లేకపోయినా ఏకాకిగా మిగిలినా సాహసం తో జ్ఞానంతో పైకి ఎదిగిన దానశీలి సత్యలింగం నాయకర్.** | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>**1. నాయకర్ రంగూన్‌లో ఏ ఏ ఆలయాలని కట్టించాడు?**<br>2. ఏ విషయంలో ముందు చూపుతో ప్రవర్తించాడు.? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>వెంకటేశ్వర,సుబ్రహ్మణ్య ఆలయాలు.<br>విల్లు రాసే విషయంలో. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | **నాయకర్ ముందుచూపు.** | | |

Prepared by: S. MEENA KUMARI
PGT (Telugu),
APSWRS/ JC (G), Chitkul, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY

**'తెలుగు సంధులు – 'అత్వసంధి'' పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 1 of lesson No. తెలుగు సంధులు<br>unit: వ్యాకరణం<br>Date & Time : 24.8.11 | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | రామయ్య, ఏమంటివి – ఈ పదాలలో ఒక పదం ఉన్నదా లేదా రెండు పదాలు ఉన్నాయా?<br>ఆ పదాల రెండింటిని తెల్పండి? | రెండు పదాలు<br>రామ+అయ్య, ఏమి+అంటివి | | | |
| **ఉన్ముఖీకరణం** | ఈ పదాలను ఏమంటారు?<br>ఈ సంధిపదాలు సంస్కృత సంధులా?తెలుగు సంధులా?<br><br>వాటిని తెలుగు సంధులంటారు.తెలుగు సంధుల్లో 'అత్వసంధి' ని ఈ రోజు తెలుసుకుందాం. | వీటిని సంధిపదాలని అంటారు.<br>తెలియదు అని అంటారు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **'అత్వసంధి'** | | **'అత్వసంధి'** | | |
| **విషయ విశ్లేషణ** | **1) 'అత్వసంధి' – సూత్రం – అత్తునకు (అత్తు అంటే హ్రస్వ అకారం) అచ్చు పరమైనప్పుడు సంధి బహుళంగా వస్తుంది.**<br><br>**(నిత్యంగా,వికల్పంగా,నిషేధయుక్తంగా మరియు అన్యవిధంగా జరగే సంధికార్యాన్ని బహుళ సంధికార్యం అని అంటారు. సంధి జరగనప్పుడు యడాగమం వస్తుంది)** | | రామ+అయ్య= రామయ్య<br>రాక+ఉండినన్=రాకుండినన్<br>**(సంధి నిత్యంగా జరిగింది)**<br><br>వెల+ఆలు=వెలయాలు<br>సంధ్యల+అందు=సంధ్యలయదు | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | **(సంధి నిషేధం)**<br><br>మేన+అల్లుడు=<br>మేనల్లుడు, మేనయల్లుడు.<br>మేన+అత్త=మేనత్త, మేనయత్త<br>**(సంధి వైకల్పికం)**<br><br>ఒక+ఒక=ఒకానొక<br>**(సంధి అన్యవిధం)** | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>మేనల్లుడు– ఈ పదాన్ని విడదీయండి<br>మేనయల్లుడు – ఈ పదాన్ని విడదీయండి<br>ఒకానొక – ఈ పదాన్ని విడదీయండి<br>రామ+అయ్య – ఈ పదాలను కలపండి | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>మేన+అల్లుడు<br>మేన+అల్లుడు<br>ఒక+ఒక<br>రామయ్య | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | అత్వ సంధి సూత్ర కంఠస్థీకరణ గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | | | |

Prepared by: P.S.R.SHARMA
PGT (Telugu),
APSWRS/JC(B),Togutta, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY

**'తెలుగు సంధులు – 'ఇత్వ సంధి' ఉత్వ సంధుల'పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 2 of lesson No. తెలుగు సంధులు<br>unit: వ్యాకరణం<br>Date & Time : 25.8.11 | | | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** |
|---|---|---|---|---|---|---|
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | | Method | Evaluation |
| | By Teacher | By Pupils | | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | అత్వ సంధి సూత్రాన్ని చెప్పండి? | **అత్తునకు (అత్తు అంటే హ్రస్వ అకారం) సంధి బహుళంగా వస్తుంది.** | | | | |
| **ఉన్ముఖీకరణం** | అత్వ సంధి సంస్కృత సంధా?తెలుగు సంధా?<br><br>తెలుగు సంధుల్లో 'ఇత్వ సంధి' ఉత్వ సంధి' అనే మరో రెండు సంధులను ఈ రోజు తెలుసుకుందాం. | తెలుగు సంధి. | | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | 'ఇత్వ సంధి' ఉత్వ సంధి' | | **'అత్వసంధి, ఇత్వ సంధి'** | | | |
| **విషయ విశ్లేషణ** | **1) 'ఇత్వ సంధి' – సూత్రం – ఏమ్యాదుల ఇత్తునకు (ఇత్తు అంటే హ్రస్వ ఇకారం) అచ్చు పరమైనప్పుడు సంధి వికల్పంగా వస్తుంది.**<br><br>**(సంధి జరగనప్పుడు యడాగమం వస్తుంది)** | | ఏమి+అంటివి=ఏమంటివి, ఏమియంటివి<br>ఏమి+అయ్యె=ఏమయ్యె<br>ఎప్పటి+అట్ల=ఎప్పటియట్ల | | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | **2) 'ఉత్వ సంధి' – సూత్రం – ఉత్తునకు (ఉత్తు అంటే హ్రస్వ ఇకారం) అచ్చు పరమైనప్పుడు సంధి నిత్యంగా వస్తుంది.** | | అతడు +అట్లు=అతడట్లు<br>దిక్కు+ఇది=దిక్కిది<br>ఇట్లు+అనియె=ఇట్లనియె<br>విసుగు+ఎత్తి=విసుగెత్తి | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>ఏమయ్యె – ఈ పదాన్ని విడదీయండి<br>విసుగెత్తి – ఈ పదాన్ని విడదీయండి<br>ఇట్లనియె – ఈ పదాన్ని విడదీయండి<br>దిక్కు+ఇది– ఈ పదాలను కలపండి<br><br>ఇత్వ సంధి సుత్రాన్ని చెప్పండి?<br><br>ఉత్వ సంధి సూత్రాన్ని చెప్పండి? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>ఏమి+అయ్యె<br>విసుగు+ఎత్తి<br>ఇట్లు+అనియె<br>దిక్కిది<br><br>**ఏమ్యాదుల ఇత్తునకు అచ్చు పరమైనప్పుడు సంధి వికల్పంగా వస్తుంది.**<br>**ఉత్తునకు అచ్చు పరమైనప్పుడు సంధి నిత్యంగా వస్తుంది.** | | ప్రశోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | 'ఇత్వ' 'ఉత్వ' సంధి సూత్రాల కంఠస్థీకరణ గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | | | |

Prepared by: P.S.R.SHARMA
PGT (Telugu),
APSWRS/JC(B),Togutta, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY

**‘శార్దూలం, మత్తేభం’ పాఠ్యాంశ ప్రణాళిక**

| | | | | |
|---|---|---|---|---|
| Period No. 1 of lesson No. **‘శార్దూలం, మత్తేభం’**<br>unit: వ్యాకరణం<br>Date & Time : 26.8.11 | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** |

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | ఉత్పలమాల గణాలను తెలపండి?<br><br>చంపకమాల గణాలను తెలపండి? | పతి పాదంలో భ,ర,న,భ,భ,ర,వ అను గణాలు ఉంటాయి.<br>ప్రతి పాదంలో న,జ,భ,జ,జ,జ,ర అను గణాలు ఉంటాయి. | | | |
| **ఉన్ముఖీకరణం** | ఉత్పలమాల,చంపకమాలలు **ఏ పద్య రకానికి చెందినవి?**<br><br>ఈ రోజు వృత్తజాతి పద్యాలైన<br>**‘శార్దూలం, మత్తేభం’ గూర్చి తెలుసుకుందాం.** | వృత్తజాతి పద్యాలు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **‘శార్దూలం, మత్తేభం’** | | | | |
| **విషయ విశ్లేషణ** | **శార్దూలం ÷**<br>ఇది వృత్తజాతి పద్యం<br>1.ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి.<br>2.ప్రతి పాదంలో మ,స,జ,స,త,త,గ అను గణాలు ఉంటాయి.<br>3.యతిస్థానం 13 వ అక్షరం.<br>4. ప్రాస నియమం ఉంటుంది.<br>5.ప్రతిపాదానికి 19 అక్షరాలు ఉంటాయి. | | ఆ మందాకిని యా త్రివేణి వలనం<br>U U U I I U I U I I I U<br>బాబాహ్యా కక్ష్యాస్థలం<br>U U I U U I U | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | **మత్తేభం ÷**<br>ఇది వృత్తజాతి పద్యం<br>1.ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి.<br>2.ప్రతి పాదంలో స,భ,ర,న,మ,య,వ అను గణాలు ఉంటాయి.<br>3.యతిస్థానం 14 వ అక్షరం.<br>4. ప్రాస నియమం ఉంటుంది.<br>5.ప్రతిపాదానికి 20 అక్షరాలు ఉంటాయి. | | గరుడ స్కంధము మీద నిల్పి నిలిపెం<br>I I U U I I UI UI II U<br>గౌతూహలం బింతికిన్<br>U U I U UI U | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>శార్దూలం గణాలను తెలపండి?<br><br>మత్తేభం గణాలను తెలపండి? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>ప్రతి పాదంలో మ,స,జ,స,త,త,గ అను గణాలు ఉంటాయి.<br>ప్రతి పాదంలో స,భ,ర,న,మ,య,వ అను గణాలు ఉంటాయి. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | 'మత్తేభం, శార్దూలం' లక్షణాల అభ్యాసం గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | | | |

Prepared by: D.MOHAN SHANKAR
PGT (Telugu),
APSWRS (B),Kondapur, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| A P S W R E I SOCIETY<br>**'పారిజాతాపహరణం' పాఠ్యాంశ ప్రణాళిక** | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Period No.1 of lesson No. 4 unit: **పద్యభాగం**<br>Date & Time : 2.9.11 | | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** | |
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation | |
| | By Teacher | By Pupils | | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | కాశీపట్టణ విశిష్టత పాఠ్యాంశ కవి ఎవరు? | శ్రీనాథుడు | | | | |
| **ఉన్ముఖీకరణం** | శ్రీనాథుడు ఏ శతాబ్దానికి చెందినవాడు?<br>ఈ రోజు పారిజాతాపహరణం రాసిన నంది తిమ్మన గూర్చి తెలుసుకుందాం. | 14వ శతాబ్దానికి చెందినవాడు. | | ప్రశ్నోత్తర పద్ధతి | | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **అధ్యాపకుడు పాఠ్యాంశ ప్రకటనం చేస్తాడు.** | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్యప్రయోగ పద్ధతి | | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడు తారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించ బడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | | |
| **విషయ విశ్లేషణ** | పాఠ్యాంశ బోధన విషయ వివరణలతో కావించబడుతుంది. శ్రీకృష్ణదేవరాయల కాలంలోని అష్ట దిగ్గజ కవులలో నందితిమ్మన ఒకరు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఎనిమిది మంది ప్రసిద్ధులైన కవులుండేవారు. (వారి పేర్లు కూడా తెలియజేయాలి.) ఇతనికి ముక్కుతిమ్మన అనుపేరు కూడా గలదు. ముక్కు పై ఒక అందమై | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | న పద్యం చెప్పడం వలన ఆ పేరు వచ్చింది.శైలి మృదుమధురం. ప్రకృతి వర్ణనలు అలంకారాలు ఉంటాయి.సంభాషణలు సుందరంటా ఉంటాయి.<br>**నేపథ్యం–** పారిజాత +అపహరణం.<br>పారిజాత వృక్షాన్ని దొంగలించుట.సత్యభామ వ్రతం చేసుకొనుట కు తనకకు పారిజాత వృక్షం కావాలని శ్రీకృష్ణుని కోరింది. కృష్ణుడు పారిజాత వృక్షం తేవడానికి సత్యభామతో కలిసి స్వర్గలోకంలోని నందనవనానికి వెళ్తుడు. అక్కడ జరిగిన సంగతులే ఈ పాఠ్యాంశం. | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>నంది తిమ్మన మరో పేరు ఏమిటి?.<br>సత్యభామ ఏమి తెమ్మని కోరింది? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>ముక్కు తిమ్మన.<br>పారిజాత వృక్షాన్ని. | | ప్రశోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | నేపథ్యం మీ మాటలలో వ్రాయండి.కవి కాలపట్టిక తయారు చేయండి. | | |

Prepared by: D.MOHAN SHANKAR
PGT (Telugu),
APSWRS (B),Kondapur, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| A P S W R E I SOCIETY<br>'పారిజాతాపహరణం' పాఠ్యాంశ ప్రణాళిక | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Period No. 2 of lesson No. 4 unit: పద్యభాగం<br>Date & Time : 3.9.11 | | Class : తొమ్మిదవ తరగతి | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం | |
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation | |
| | By Teacher | By Pupils | | | | |
| పూర్వ జ్ఞాన పరిశీలన | శ్రీకృష్ణుడు ఎవరితో కలిసి వెళ్ళాడు.<br>ఎక్కడికి వెళ్ళాడు? | సత్యభామతో<br>నందనవనానికి. | | | | |
| ఉన్ముఖీకరణం | ఏమి తీసుకొని రావడానికి వెళ్ళాడు?<br>ఈ రోజు ఆ నందనవనంలోని సంగతులు ఏమిటో తెలుసుకుందాం. | పారిజాత వృక్షాన్ని. | | ప్రశ్నోత్తర పద్ధతి | | |
| పాఠ్యాంశ ప్రకటనం | **అధ్యాపకుడు పాఠ్యాంశ ప్రకటనం చేస్తాడు.** | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | | |
| ఆదర్శ వాచనం | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్య ప్రయోగ పద్ధతి | | |
| అనువాచనం | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | | |
| దోష నివారణం | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | | |
| విషయ విశ్లేషణ | పాఠ్యాంశ బోధన విషయ వివరణలతో కావించబడుతుంది. శ్రీకృష్ణుడు పారిజాత వృక్షం తేవడానికి గరుత్మంతుని వాహన మెక్కి సత్యభామతో నందనవనానికి వెళ్తాడు. అక్కడ ఉన్న | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక | | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | పారిజాత వృక్షం ఈ రోజు నన్ను కృష్ణుడు భూలోకానికి తీసుకవెళ్ళుచున్నాడు అన్న ఆనందంతో నాట్యం చేసిందా! అన్నట్లు గాలికి కొమ్మలు కదుల్చుచూ ఊగింది. మిగిలిన వృక్షములు మనలను కృష్ణుడు తీసుకొని పోడు కదా! అన్న భావనతో కళ్ళ నిండా నీళ్లు నింపుకుని ఉన్నాయి అని కవి వర్ణించాడు. | | | పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>పారిజాత వృక్షం ఏమని తలచింది?<br><br>బాధపడింది ఎవరు? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>'నన్ను ఈ రోజు కృష్ణుడు భూలోకానికి తీసుకొని పోవుచున్నాడు కదా! అని తలచింది.<br>ఈ రోజు కృష్ణుడు మనలను తీసుకొని పోడు గదా! అన్న భావనతో మిగిలిన వృక్షములు కలత చెందినవి. | | ప్రశోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | 1. పద్యానికి భావం రాయండి.<br>2. చక్రధరుడు –విగ్రహ వాక్యం వ్రాయండి. | | |

Prepared by: D.MOHAN SHANKAR
PGT (Telugu),
APSWRS (B),Kondapur, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY
**'పారిజాతాపహరణం' పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 3 of lesson No. 4 unit: పద్యభాగం<br>Date & Time 5.9.11: | | Class : తొమ్మిదవ తరగతి | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం |
|---|---|---|---|---|---|
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | .ఉర్వి అను పదానికి పర్యాయపదాలు తెల్పండి | భూమి, పృథ్వి | | | |
| **ఉన్ముఖీకరణం** | దు:ఖించింది ఎవరు?<br>ఈ రోజు పారిజాతాపహరణంలోని తరువాతి అంశం తెలుసుకుందాం. | పారిజాత వృక్షం కాక తక్కిన వృక్షాలు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **అధ్యాపకుడు పాఠ్యాంశ ప్రకటనం చేస్తాడు.** | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్య ప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడు తారు.విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించ బడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | పాఠ్యాంశ బోధన విషయ వివరణలతో కావించబడుతుంది. కృష్ణుడు నందనవనంలోనికి ప్రవేశించి పారిజాత వృక్షాన్ని పెకిలించి గరుత్మంతునిపై ఉంచి సత్యభామకు ఆశ్చర్యాన్ని కలిగి | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | ంచాడు. ఈ దేవలోకంలో నాతో సమానంగా ఈ పారిజాతం దేవతల కోరికలు తీరుస్తుందా! అన్న అసూయతో చేసినట్లుగా పెకిలించాడని కవి సందర్భం.(క్కడ కల్పవృక్షం,కామదేనువులను దేవతలు పూజిస్తారని వారి కోర్కెలు అవి నెరవేరుస్తాయని విద్యార్థులకు వివరించాలి) ఈ విధంగా కృష్ణుడు పారిజాతవృక్షాన్ని బలవంతంగా పెకిలించగా ఆ వృక్షంతో పెనవేసికొని పెరిగిన మిగిలిన తీగెలు పారిజాతాన్ని అనుసరించి వచ్చాయి.కవి సందర్భం- భార్యలు భర్తను విడిచి ఉండలేరు గదా! | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>పారిజాత వృక్షం ఏమని తలచింది?<br><br>బాధపడింది ఎవరు? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>'నన్ను ఈ రోజు కృష్ణుడు భూలోకానికి తీసుకొని పోవుచున్నాడు కదా! అని తలచింది.<br>ఈ రోజు కృష్ణుడు మనలను తీసుకొని పోడు గదా! అన్న భావనతో మిగిలిన వృక్షములు కలత చెందినవి. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | జలరుహనాభుడి వ్యుత్పత్యర్థం – పద్యం కంఠస్థీకరణ చేయుట. | | |

Prepared by: D.MOHAN SHANKAR
PGT (Telugu),
APSWRS (B),Kondapur, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| A P S W R E I SOCIETY<br>'పారిజాతాపహరణం' పాఠ్యాంశ ప్రణాళిక | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Period No. 4 of lesson No. 4 unit: పద్యభాగం<br>Date & Time : 6.9.11 | | Class : తొమ్మిదవ తరగతి | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం | |
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | | Method | Evaluation |
| | By Teacher | By Pupils | | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | కృష్ణుడిని అడ్డగించినది ఎవరు? | నందన వన పాలకులు | | | | |
| **ఉన్ముఖీకరణం** | దివిజాగ్రణి ఎవరు?<br>ఈ రోజు పారిజాతాపహరణంలోని తరువాతి అంశం తెలుసుకుందాం. | దేవతల రాజు ఇంద్రుడు. | | | ప్రశోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **అధ్యాపకుడు పాఠ్యాంశ ప్రకటనం చేస్తాడు.** | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది.<br>అట్టి సరతరువు............<br>నా విని .................... | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | | వాక్య ప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | | |
| **విషయ విశ్లేషణ** | పాఠ్యాంశ బోధన విషయ వివరణలతో కావించబడుతుంది.<br>ఇంద్రుడు మాకిచ్చిన ఆ దేవతా వృక్షాన్ని చుట్టం లాగా వచ్చి తీసుకు వెళ్ళులనే ఆలోచన నీకెలా కలిగింది. ఎక్కడ నుంచి | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | దివిజాగ్రణి–దేవతలలో మొదటివాడు.<br>(దేవతల రాజు) | | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | తీశావో అక్కడే ఉంచుము. ఇంద్రునికి తెలిసినచో నీకు మంచిది కాదు అన్న వనపాలకుల మాటలు విన్న సత్యభామ ఏదో చెప్పబోవుచున్న కృష్ణుని చేతి సైగతో ఆపి, జుట్టు ముడివేసి, పట సవరించుకుని కోపంతో ఈ విదంగా పలికింది. | | భారతీయులలో మొదటి పౌరుడు రాష్ట్రపతి. | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>సురతరువు అనగా ఏమి?<br>వదనం అనగా ఏమిటి? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>దేవతా వృక్షము (పారిజాతము)<br>ముఖము. | | ప్రశోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | పద్యం కంఠంస్థం చేయుట భావం వ్రాసుకొని రావాలి. | | |

Prepared by: D.MOHAN SHANKAR
PGT (Telugu),
APSWRS (B),Kondapur, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

## A P S W R E I SOCIETY
## ‘పారిజాతాపహరణం’ పాఠ్యాంశ ప్రణాళిక

| Period No. ___of lesson No. 4 unit: పద్యభాగం<br>Date & Time : 7.9.11 | Class : తొమ్మిదవ తరగతి | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం | |
|---|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | వదనం అనగా ఏమి? | ముఖము | | | |
| **ఉన్ముఖీకరణం** | భావం చెప్పండి.<br>ఈ రోజు పారిజాతాపహరణంలోని చివరి ఘట్టం తెలుసుకుందాం. | చెప్పెదరు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **అధ్యాపకుడు పాఠ్యాంశ ప్రకటనం చేస్తాడు.** | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది.<br>వినుడు............................<br>పులోమజాస్వీతునకున్................ | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్య ప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ** | పాఠ్యాంశ బోధన విషయ వివరణలతో కావించబడుతుంది. | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం | | | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| **విశ్లేషణ** | ఓ వనపాలకులారా! భూమిలో మొలిచిన ఈ దివ్య వృక్షానికి ఇంద్రుడెవ్వడు? ఇంద్రాణి ఎవ్వరు?లక్ష్మీదేవిని ఎవరు స్వీకరించారో వారికే ఆమెతో వచ్చి ఈ కల్పవృక్షం,కామధేనువు,కౌస్తుభమణి మున్నగునవి చెందుతాయి.కాక ఇది ఎవరి సొమ్ము. నా భర్తతో ఈ పారిజాత వృక్షాన్ని తీసుకొని పోవుచున్నాను.ఆ శచీదేవవి వీర పత్ని అయితే తన భర్తయైన ఇంద్రుని ఇక్కడకు పంపి మరల తీసుకొని పొమ్మని చెప్పండి అని సత్యభామ పలికిన పలుకులు విని వనపాలకులు చాలా ఆశ్చర్యపడుచు వెళ్ళి ఇంద్రునకు విషయం వివరించారు. | చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>లక్ష్మీదేవిని గ్రహించినది ఎవరు?<br>పారిజాతంతో పాటుగా బయటకు వచ్చినవి ఏవి? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>విష్ణువు<br>కామధేనువు, కౌస్తుభమణి | | ప్రశోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | పద్యం కంఠస్థం చేయుట భావం వ్రాసుకొని రావాలి. | | |

Prepared by: D.MOHAN SHANKAR
PGT (Telugu),
APSWRS (B),Kondapur, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

# A P S W R E I SOCIETY
## ‘ఆశ–నిరాశ’ పాఠ్యాంశ ప్రణాళిక

| Period No. 1 of lesson No. 4 unit: గద్యభాగం<br>Date & Time : 9.9.11 | Class : తొమ్మిదవ తరగతి | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | అందరూ దేవుని పూజిస్తారా?<br>దేవుని నమ్మని వారు ఏమంటారు? | పూజిస్తారు, పూజించరు.<br>నాస్తికులు | | | |
| **ఉన్ముఖీకరణం** | సంపాదకులు అంటే తెలుసా?<br>పత్రికా సంపాదకుల పేర్లు చెప్పండి?<br><br>**“ఆశ–నిరాశ”** గురించి వివరించిన పాఠ్యాంశ రచయిత గురించి మరియు ఆ పాఠం రచించబడిన ప్రక్రియ అయిన వ్యంగ్య వ్యాసం గురించి తెలుసుకుందాం. | తెలుసు.<br>రామోజీరావు.......... | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **“ఆశ–నిరాశ”** ’ పాఠ రచయిత పరిచయం<br>నండూరి రామమోహన రావు + ప్రక్రియ | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్యప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడు తారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించ బడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | నండూరి రామమోహన రావు గారు 1927 లో జన్మించారు. జ్యోతి, ఆంధ్రజ్యోతి మొదలగు పత్రికలలో సంపాదకులుగా పనిచే | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | సారు.<br>ఉత్తమ పాత్రికేయుడిగా అవార్డు పొందారు.<br>విశ్వరూపం, నరావతారం ఆయన ప్రముఖ రచనలు.<br>తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఇచ్చింది.<br><br>**వ్యంగ్య వ్యాసం÷**<br>విషయాన్ని సూటిగా చెప్పకుండా పరోక్షంగా స్ఫురించే టట్లు చెప్పడాన్నే వ్యంగ్యం అంటారు. ఈ వ్యాసం ఉత్తమ పురుష కథన ంలో ఉంది.మనిషి నిరాశా పరుడై ఉండటమే మంచిదని పైకి చె పుతున్నట్టు అనిపిస్తుంది కాని నిరాశను ఎదుర్కోవడానికి లేని పో ని ఆశలను పెంచుకోకుండా దేనికైన సిద్ధంగా ఉండాలి. | | | పద్ధతి | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>నండూరి రామమోహన రావు గారు ఎప్పుడు జన్మించారు.?<br>ఈ పాఠం ఏ ప్రక్రియకి చెందింది? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>1927<br>వ్యంగ్య వ్యాసం | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | రచయిత పరిచయం.<br>ప్రక్రియా పరిచయం. | | |

Prepared by: S. MEENA KUMARI
PGT (Telugu),
APSWRS/ JC (G), Chitkul, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| A P S W R E I SOCIETY<br>**‘ఆశ–నిరాశ’ పాఠ్యాంశ ప్రణాళిక** | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Period No. 2 lesson No. 4 unit: గద్యభాగం<br>Date & Time : 10.9.11 | | Class : తొమ్మిదవ తరగతి | | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం |
| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | | Method | Evaluation |
| | By Teacher | By Pupils | | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | నండూరి రామమోహన రావు గారు ఎప్పుడు జన్మించారు.?<br>ఈ పాఠం ఏ ప్రక్రియకి చెందింది? | 1927<br>వ్యంగ్య వ్యాసం | | | | |
| **ఉన్ముఖీకరణం** | వంగ్య వ్యాసం అంటే ఏమిటి?<br>**“ఆశ–నిరాశ”** పాఠ్యాంశం గురించి తెలుసుకుందాం. | పరోక్షంగా చెప్పటం. | | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **“ఆశ–నిరాశ”**<br>నువ్వు ఆశా వాదివా............... కాగితం మీద రాసిస్తాను. | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | | వాక్యప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడు తారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించ బడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | | |
| **విషయ విశ్లేషణ** | లోపల ఆశావాదిగా ఉంటూ నిరాశావాదిగా మరుట.<br>అనుభవాల వల్ల తల బొప్పి కట్టుట.<br>స్నేహితుల వద్ద తనకు ఎప్పుడూ జ్వరం రాదని చెప్పుట.<br>తరువాత నెల్నాళ్ళు జ్వరంతో మంచం పట్టుట.<br>సంఘటనలకు కూడా పరేంగిత జ్ఞానం ఉంటుందని తెలుసుకొనుట. | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | మౌంటురోడ్డులో బస్ కొరకు ఎదురుచూచుట. బస్ రాకుండుట.<br>కష్టపడి కొడంబాకం వెళ్ళుట. అధికారి లేకుండుట. | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>రచయిత దేనిదేనికి మధ్య బతుకీడుస్తున్నాడు?<br>సంఘటనలు మనం ఏమి చేస్తాయి.? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>ఆరోగ్యానికి అనారోగ్యానికి మధ్య<br>అనుగ్రహం కలిగితే ఆకాశానికి ఎత్తేస్తాయి. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | పాఠ్యాంశ సంబంధ ప్రశ్నలు | | |


Prepared by: S. MEENA KUMARI
PGT (Telugu),
APSWRS/ JC (G), Chitkul, Medak.



PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY

**‘ఆశ–నిరాశ’ పాఠ్యాంశ ప్రణాళిక**

| Period No. 3 lesson No. 4 unit: గద్యభాగం<br>Date & Time : 12.9.11 | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | రచయిత దేనిదేనికి మధ్య బతుకీడుస్తున్నాడు?<br>సంఘటనలు మనం ఏమి చేస్తాయి.? | ఆరోగ్యానికి అనారోగ్యానికి మధ్య<br>అనుగ్రహం కలిగితే ఆకాశానికి ఎత్తేస్తాయి. | | | |
| **ఉన్ముఖీకరణం** | సంఘటనలకి ఏ జ్ఞానం ఉంటుంది?<br>**“ఆశ–నిరాశ”** పాఠ్యాంశం గురించి మరికొంత తెలుసుకుందాం. | పరేంగిత జ్ఞానం. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **“ఆశ–నిరాశ”**<br>అలా కాకుండా............... కాదుటండీ | విద్యార్థులకు పాఠ్యాంశనామం అవగతమవుతుంది. | | | |
| **ఆదర్శ వాచనం** | పాఠ్యాంశ ఆదర్శ వాచనం కావించబడుతుంది. | ఆదర్శ వాచనం శ్రద్ధగా ఆలకించబడుతుంది. | | వాక్యప్రయోగ పద్ధతి | |
| **అనువాచనం** | పాఠ్యాంశానువాచనం చేయమని కొందరు విద్యార్థులు కోరబడుతారు. విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు గమనించబడుతాయి. | విద్యార్థులలో కొందరు ఒకరి తరువాత ఒకరు అనువాచనం కావిస్తారు. | అనువాచనంలో దొర్లిన దోషాలు నల్లబల్ల పై లిఖించబడుతాయి. | | |
| **దోష నివారణం** | విద్యార్థుల అనువాచనంలో దొర్లిన దోషాలు సరిదిద్దబడుతాయి. | విద్యార్థులు తమ దోషాలను తెలుసుకొని సరిదిద్దుకుంటారు | | | |
| **విషయ విశ్లేషణ** | వ్యక్తి ఏ పని గురించి అయినా వెళుతున్నప్పుడు ద్యూటీగా వెళుతున్నట్లు వెళ్ళాలి.<br>అలా వెళితే ఆ వ్యక్తి దొరకవచ్చు, దొరకక పోయినా బాధ పడకుండా వచ్చేస్తాం.<br>స్నేహితులను పిలిచి పాట పాడమనుట. గొడుగు తీసికెళ్తె వర్షం | విద్యార్థులు పాఠ్యాంశ బోధనని చక్కగా అవగతం చేసుకుంటారు. | | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | రాదు.తీసుకవెళ్ళకపోతే వర్షం రావచ్చు.<br>కావాలనుకున్నది రాదు. వద్దు అనుకున్నది రాదు.<br>నిరాశావాదంతో కూడుకున్న ఆశావాదాన్ని డెవలప్ చేసుకోవడం<br>వల్లనే మనం ఈ మాదిరి గానైనా బతుకునీడుస్తున్నాం. | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి.<br>అమ్మాయిని ఏ పాట పాడమన్నాడు?<br>రచయిత ఏమని సలహా ఇచ్చాడు? | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు.<br>మూగ మనుసులు<br>ఏది కావాలనుకుంటామో అది కాదు.కాబట్టి కోరుకోకూడదు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | గృహకార్యం ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | పాఠ్యాంశ సంబంధ ప్రశ్నలు | | |

Prepared by: S. MEENA KUMARI
PGT (Telugu),
APSWRS/ JC (G), Chitkul, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY
'లేఖ' పాఠ్యాంశ ప్రణాళిక

| Period No. 1 of lesson No. లేఖ<br>unit: వ్యాకరణం<br>Date & Time : 14.9.11 , 15.9.11 | Class : తొమ్మిదవ తరగతి | Subject : తెలుగు | Medium | తెలుగు మాధ్యమం |
|---|---|---|---|---|

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | సమాచారాన్ని ఒకచోట నుండి ఇంకొక చోటకి పంపపు మార్గములు తెల్పండి? | టెలీఫోను, ఉత్తరాలు. | | | |
| **ఉన్ముఖీకరణం** | ఇప్పుడు ఎక్కువగా దేనిని వాడుతున్నారు?<br>ఆ సమాచార సాధనాల్లో ఒకటైన లేఖ వ్రాయడమిలాగో తెలుసుకుందాం. | సెల్‌ఫోన్లు. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **లేఖ** | | | | |
| **విషయ విశ్లేషణ** | 1. లేఖ వ్రాసేముందు మనం ఏ ప్రదేశం నుండి వ్రాస్తున్నామో ఆ ప్రదేశం పేరు వ్రాయాలి.<br>2. మనం ఏ తేదీన వ్రాస్తున్నామో ఆ తేదీని వ్రాయాలి.<br>3. మనం ఎవరికి వ్రాస్తున్నామో తదనుగుణమైన సంబోధన వ్రాయాలి.<br>4. మనం వ్రాసే విషయం క్లుప్తంగా ఉండాలి.<br>5. నిర్దుష్టంగా,స్పష్టంగా చెప్పదల్చుకున్న విషయాన్ని సూటిగా<br>6. చెప్పాలి.<br>7. మరల దిగువన పైన పేర్కొన్న విధంగా సంబోధన ఉండాలి. | | మిత్రునికి వ్రాస్తే 'ప్రియమైన మిత్రుని కి', తండ్రికి వ్రాస్తే పూజ్యులైన తండ్రి గారికి,<br><br>ఇట్లు నీ ప్రియమిత్రుడు<br>ఇట్లు నీ ప్రియమైన కుమారుడు | వివరణాత్మకపద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | 8. చిరునామ÷ ఉత్తరం చివరలో ఎడమ వైపున తప్పని సరిగా చిరునామా వ్రాయాలి.<br>9. లేఖ లోని వివిధ నమూనాలనను విద్యార్థికి తెలియజేయాలి.<br>**మిత్రునికి లేఖ**<br>**అధికారికి లేఖ**<br>**తండ్రికి లేఖ** | | | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి. | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | లేఖాభ్యాసం గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | | | |

Prepared by: D.MOHAN SHANKAR
PGT (Telugu),
APSWRS (B),Kondapur, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

A P S W R E I SOCIETY

‘వ్యాసం’ **పాఠ్యాంశ ప్రణాళిక**

| | | | | |
|---|---|---|---|---|
| Period No. 1 of lesson No. వ్యాసం<br>unit: వ్యాకరణం<br>Date & Time : 16.9.11, 17.9.11 | Class : **తొమ్మిదవ తరగతి** | Subject : **తెలుగు** | Medium | **తెలుగు మాధ్యమం** |

| Content Analysis / Concepts / Sub-concepts | Activities indicating behavioural / Learning outcomes | | Aids / Experiments to be done / Demonstrations etc including writing Board Work. | Method | Evaluation |
|---|---|---|---|---|---|
| | By Teacher | By Pupils | | | |
| **పూర్వ జ్ఞాన పరిశీలన** | మీరెప్పుడైనా ఏవైనా పోటీలలో పాల్గొన్నారా?<br>ఇంక ఏమైనా పోటీలలో పాల్గొన్నారా? | ఆటల పోటీలలో పాల్గొన్నాము.<br>క్విజ్, వ్యాసరచన | | | |
| **ఉన్ముఖీకరణం** | ఈ రోజు మనం వ్యాసం వ్రాయడంలో ముఖ్యమైన మెళకువలు తెలుసుకుందాం. | | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| **పాఠ్యాంశ ప్రకటనం** | **వ్యాసం.** | | | | |
| **విషయ విశ్లేషణ** | 1.వ్యాసంమును నాల్గు భాగములుగా విభజించుకోవాలి.<br>అ)ఉపోద్ఘాతము ఆ) వివరణ<br>ఇ)ప్రయోజనాలు ఈ) ముగింపు<br>2.వివరణ<br>3.ప్రయోజనాలు<br>4.ముగింపు<br>పైన పేర్కొన్న అన్ని విషయాలను కలుపుకుంటూ నీ అభిప్రాయాన్ని జతపరుస్తూ ముగించాలి. | | ఉదా÷ విద్యార్థులు–క్రమశిక్షణ<br>1.<br>అ.విద్యార్థులు అంటే ఎవరు?<br>ఆ. క్రమశిక్షణ అంటే ఏమిటి?<br>2. విద్యార్థులకు – క్రమశిక్షణకు గల సంబంధాన్ని వివరించారు.<br>3. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగినచో కల్గు ప్రయోజనాలను వివరించాలి. | వివరణాత్మక పద్ధతి | |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | . | | |
| **మౌనపఠనం** | పాఠ్యాంశాన్ని మౌనంగా చదవమని విద్యార్థులకు సూచించబడుతుంది. | పాఠ్యాంశాన్ని మౌనంగా చదువుతారు. | | | |
| **పునర్విమర్శ** | బోధితాంశం పై ప్రశ్నలు అడగబడుతాయి. | విద్యార్థులు తగిన జవాబులు ఇస్తారు. | | ప్రశోత్తర పద్ధతి | |
| **గృహకార్యం** | వ్యాసాభ్యాసం గృహకార్యంగా ఇవ్వబడుతుంది. | గృహకార్యాన్ని తమ పుస్తకంలో రాసుకుంటారు. | | | |

Prepared by: D.MOHAN SHANKAR
PGT (Telugu),
APSWRS (B),Kondapur, Medak.

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com

| | |
|---|---|
| Filename: | 9th Class - Telugu - Lesson Plans - Upto September.doc |
| Directory: | C:\Documents and Settings\Administrator\My Documents |
| Template: | C:\Documents and Settings\Administrator\Application Data\Microsoft\Templates\Normal.dot |
| Title: | A P S W R E I SOCIETY |
| Subject: | |
| Author: | admin |
| Keywords: | |
| Comments: | |
| Creation Date: | 9/1/2011 3:37:00 PM |
| Change Number: | 4 |
| Last Saved On: | 9/1/2011 9:20:00 PM |
| Last Saved By: | admin |
| Total Editing Time: | 72 Minutes |
| Last Printed On: | 9/1/2011 9:20:00 PM |

As of Last Complete Printing

| | |
|---|---|
| Number of Pages: | 110 |
| Number of Words: | 20,653 (approx.) |
| Number of Characters: | 117,725 (approx.) |

PDF created with pdfFactory Pro trial version www.pdffactory.com